


# ప్రేమ హృదయాలు

పచ్చిపాలెం నాగసత్యనారాయణ

"నాకు పెళ్ళికి అప్పుడే ఏం తొందర నాన్నా?"

"అదికాదు తల్లి అసలు పాయింటు విను ఇంత మంచి సంబంధం చెయ్యిజారి పోయిందంటే వేయి జన్మ లెత్తినారాదు. అబ్బాయి ఎమ్ ఎ ఫస్టుక్లాసులో పాసు అయ్యాడు కాలుమీద కాలేసుకుని కూర్చుని తిన్నా తరగనంత ఆస్తి ఉంది ఇక అందం అంటావా? ఎర్రగా బుర్రగా చాల బాగుంటాడు. గౌరవ సంప్రదాయాలు గల కుటుంబం .. నిన్నెక్కడో చూసాడంట. అప్పట్నుండి పెళ్లి అనేది చేసుకుంటే ఆ అమ్మాయినే చేసుకుంటానని పట్టుబడుతున్నాడట. అబ్బాయి తండ్రే స్వయంగా వచ్చి ..."

"ఈ విషయంలో మిమ్మల్ని వ్యతిరేకిస్తున్నందుకు మన్నించండి నేనిప్పట్లో వివాహం చేసుకోదల్చుకోలేను." అని మేడ మీదకు వెళ్ళిపోయింది

అంతవరకు అమ్మాయికి నచ్చచెప్ప చూస్తున్నలాయరు ఈశ్వరరావు అతనిభార్య అన్నపూర్ణ విస్తుపోయిన కళ్ళతో వెళుతున్న కూతురువంక చూస్తుండిపోయారు.

"ఆ.... అయినా అమ్మాయికేం తెల్సు లెండి యింకా పసితనం సాక్షాత్తు కుబేర స్వామి మన్మథావతారం ఎత్తి వచ్చి వరిస్తానంటే వద్దనే వెర్రివాళ్ళు ఎవరుంటారండి యీ కాలంలో మీకెందుకు। మీరు వెళ్ళి ఆ సంబంధం ఖాయం చెయ్యండి అమ్మాయికి నచ్చచెప్పి ఒప్పించే పూచీ నాది." అంది అన్నపూర్ణ

"అదికాదే, ముందు అమ్మాయిమనస్సు తెల్సుకోవడం ముఖ్యం. ఇక్కడ పాయింటేమిటంటే యింత చుంచి సంబంధానికి విముఖత చూపించిందంటే మనమ్మాయి మనస్సు మనస్సులో లేదన్నమాట ఎవ్వరో కాజేసిఉండాలి పాయింటు అర్థమౌతుందా?" కళ్ళజోడు పైనుండి చూస్తూ అన్నాడు లాయరు ఈశ్వరరావు అన్నపూర్ణ భర్తపై సర్రున లేచింది.

"ఏమండోయి.. మీ పాయింట్లు కోటు తొడుక్కొని కోర్టులో వాదించండి ఇంట్లో, ఇల్లాలుముందూ కాదు. నా కూతురు అటువంటి పని ఎప్పుడూ చెయ్యదు" అంది.

"అదిగో.... అదిగోనేవ్ పాయింట్ పట్టేసా. దాన్నే స్వార్థం అంటారు నువ్వు ప్రేమించి పెళ్ళి చేసుకోవచ్చా నీ కూతురు ప్రేమించి పెళ్ళి చేసుకుంటే తప్పా।?

ఈ స్వార్థాన్ని దూరంగా నెటి ఆలోచించు మనకా ఒక్కగానొక్క కూతురు. ఎంత కుబేరస్వామి మన్మధావతారం ఎత్తుకొని వస్తే మాత్రం - అమ్మాయి సుఖం కన్న మనకు కావల్సిందే ముందే పిచ్చిదానా।... అయినా ఆ కుబేర మన్మధునికి మనం మాట యివ్వలేదుగా

ఈశ్వరరావు అన్న మాటల్లో నిజం స్ఫురించింది అన్నపూర్ణకి "అవునండి కన్నకూతురు సుఖం కన్న కన్నవాళ్ళకు కావల్సిందేముంది దాని మనస్సు తెల్సుకొని నచ్చిన వాడ్నే చేద్దాం' అంది.

"కాని అన్నపూర్ణ యిక్కడ పెద్ద పాయింటేమిటంటే ఒక వేళ మనమ్మాయి ఎవర్నయినా ప్రేమించి ఉంటే అవతల వ్యక్తికి ప్రేమలో విజయం పొందే ధైర్యం గాఢమనోభలం ఉండాలి"

"అంటే।" అర్థంగాక ఆశ్చర్యంలో, అనుమానంగా ప్రశ్నించింది

"అంటే. మనకాలంలో ప్రేమలు వేరు. యీ కాలంలో ప్రేమలు వేరు కాలం ముందుకు వేగంగా పరుగెడుతుంటె ప్రేమ వెనక్కి నడుస్తుంది ఆ నాడు ప్రేమకు

---

# పోస్టాఫీసుపై దావా

హాంబర్గ్‌లోని ఒక ఆర్ట్ గ్యాలరీ యజమానురాలు మే 1 వ తేదీన ఇంగ్లీష్ చిత్తరువుల్ని ప్రదర్శించాలని నిర్ణయించి ఏప్రిల్ 16 వ తేదీన ఓ 2 వేల మందికి ఆహ్వానాలు పంపిందట. సరే మే 1 వ తేదీ వచ్చింది. ఎవ్వరూ రాలేదట. దాంతో ప్రదర్శనని వాయిదా వేయాల్సి వచ్చిందట ఆనక తేలిందేమిటంటే ఈ ఆహ్వానాలు మే 2 వ తేదీ తరువాత నుంచి వెళ్లడం ప్రారంభమయ్యాయట. దానితో ఆవిడికి ఒళ్లుమండి పోస్టల్ అధికారులపై నష్టపరిహార దావా వేసిందట మరి ఏమవుతుందో చూడాలి।

--- వసంత

ఒక విలువంటూ ఉంది

నేడు ఆ విలువలేదు సరికదా యీ ప్రేమ "నటన" అని చెప్పవచ్చు. నాగొప్ప నేను చెప్పుకో కూడదుగాని నేను నిన్ను ప్రేమించానంటే కాదన్న పెద్దల్ని ఆస్తిని త్యాగం చేశాను తర్వాత వాళ్ళే కల్సారనుకో. కాని యిక్కడ పాయింటేమిటంటే యీ నాటి కుర్రకారులో అంతటి ధైర్యం లేదు వారి ప్రేమ ఫలించని రోజున ఎదురయ్యే ప్రళయాన్ని ఎదుర్కొనే శక్తి వీళ్ళలో లేదు. అమ్మాయిలు ముందు పులులు అమ్మా నాన్నల ఎదుట పిల్లులు అసలు నేటి యువతీ యువకులకు ప్రేమించటం తెలియదు. తెల్సిందల్లా ఒక్కటే 'కామించటం' వయస్సు పెట్టే ఒత్తిడిని తట్టుకోలేక, మనసుని సెల్ఫులో పెట్టుకోలేక మనువు కాకముందే మనువు లేకుండేసి వాళ్ళ కుటుంబపరువు మంటగలుపుతున్నారు తుదకు తీరని ఆవేదనకు గురి అయ్యేది అరిటాకు లాంటి ఆడది ముల్లు లాంటి మగవాడు పెద్ద కట్నానికి ఆశపడే పెద్దలకే తలవంచుతాడు ప్రేమించవచ్చు అన్నపూర్ణా తప్పులేదు ఆ ప్రేమ కామంగా వక్రించక పవిత్రంగా, ఆదర్శంగా వుండాలి ... యిప్పుడు అసలు పాయింటుకి వస్తున్నాను. ఒకవేళ మనమ్మాయి మనస్సు ఏ కుర్రవాడైనా కాజేసి వుంటే అతని మనస్సులోని ప్రేమ ఎంత బలమైందో, ఎంత పవిత్రంగా వుందో తెలుసుకోవడం ముఖ్యం నా పాయింటు యిప్పుడు అర్థమయిందా' అన్నాడు కళ్ళజోడు పైనుండి భార్య ముఖంలోకి చూస్తూ.

'మీ పాయింట్లతో నా మతి కాస్త పోయేట్టుంది. యింతకీ అమ్మాయిని పిల్చి అడుగుదామంటారా " అంది.

"ఆ.. ఆ ... ఇప్పుడొద్దు తండ్రిదగ్గర చెప్పటానికి ఏ ఆడపిల్లైనా సంశయిస్తుంది. వీలు చూసుకొని నువ్వే కదలెయ్' అని కుర్చీంలోంచిలేచి "అవునూ టైమెంత?.... పదయిందే .. ... నాకొక్కాస్త పనుంది .... ... అలా వెళ్ళొస్తా... నువ్వు మాత్రం అమ్మాయి మనస్సు నొచ్చుకునేటట్టు మాట్లాడకు." చెప్పులు తొడుక్కుంటూ అన్నాడు.

అన్నపూర్ణ గొడుగు అందించి "నాకా మాత్రం తెలియదటండి సమయం, సందర్భం చూసుకొనే కదలేస్తాను.... మీరు మాత్రం ఎవర్నీదార్లో మీ పాయింట్లతో విసిగించక త్వరగా భోజనానికి వచ్చెయ్యండి" అంది వంటింట్లోకి దారితీస్తూ.

• • •

"పోస్ట్"

పోస్టుమాన్ కేక వినబడేసరికి మేడమెట్లు గబగబా దిగి కిందకు వచ్చి ఉత్తరం అందుకుంది సువర్ణ

ప్రేమ్ అడ్రసుని చూసి ఆనందాన్ని ఆపుకోలేక పోస్టు కవర్ని పదే పదే ముద్దు పెట్టుకుంది

'ఏమిటే అంత ఆనందం. ఎక్కడిదమ్మీ? ఎవర్రాశారు?" వంటింట్లోంచి వస్తూ అడిగింది అన్నపూర్ణ.

అన్నపూర్ణ అకస్మాత్తు రాకకు సువర్ణ తడబడింది.

"ఆ ఉత్తరం ... ఆ ఉత్తరం .. మా ఫ్రెండ్ రాసిందమ్మా చాలా కాలానికి రాసేసరికి సంతోషంతో ముద్దుపెట్టుకున్నా " ఉండమ్మా.. .ఏం రాసిందో చదువుకోవాలి" అని చిన్న అబద్ధం ఆడేసి మేడమీదకి పరుగెత్తింది.

"పిచ్చిపిల్ల" నవ్వుకొని, "ఉత్తరం చదువుకొని, భోజనానికి త్వరగా రామ్మా, నీ కోసం నేను పైకి రాలేను" అంటూ వంటింట్లోకి నడిచింది అన్నపూర్ణ.

సువర్ణ తన గదిలోకి వెళ్ళి తలుపులు

## 'ధరల గగనధారలు'

–చిలకపాటి విజయరాఘవాచార్య

విపణి వినువీధిన
సంచారం చేస్తోంది
అంతరాని దారిని
వికటాట్టహాసం చేస్తోంది
ధరలు గగనాంతరాల
శ్రేణులలోంచి పొంచి పొంచి
చూస్తున్నాయ్ వస్తువులను
విసిరేస్తున్నాయ్ మస్తుగా.

ప్రజలంతా విస్తుపోయి
చూస్తున్నారు దిగిరమ్మని
అరుస్తున్నారు కొందరు
అరిచి అరిచి ఉస్తున్నారు.

ధరలు దైవంతో సమానం
కనబడవు వినబడవు
కరుణ కలిగితే కడుపు నింపుతాయి
కినుక కలిగితే మాడ్చివేస్తాయి

మధ్యతరగతి మానవు జీతాలను
మాసం మధ్యలోనే అనవద్యంగా
చోద్యంగా నైవేద్యం చేసేస్తాయి
అరకడుపులను గిరవాటేస్తాయి
జీవుల జీవితాలను జీతాలతో.

పేదల బ్రతుకులను ఖాతాలతో –
'జాతి పేరుతో జాతీయం చేయించి
వాటిని అవినీతి పీడనలతో వేయించి
లంచాలతో. మంచాల'
మసాలతో వాసనలను రావించి
సామాన్య ప్రజానీకానికి సమారాధన
చేస్తాయి స్మశానవైరాగ్యం బోధిస్తాయి

ఇదీ ఈనాటి జీవితం
జీవంలేని జీవితం
ధరల గగనధారలు.

సామాన్యుడి రుధిర ధారలకు
సరితూగవు – బ్రతకడమే నేరం
సగం చచ్చినోడికి మహాభారం
చెప్పలేని ఘోరం.

---

చేరవేసింది. తన వలపు తలుపులు తెరచుకొని ప్రేమ నెమళ్ళు పురివిప్పి నాట్యం చేశాయి ఉత్తరాన్ని ఎదకు గట్టిగా హత్తుకుంది హాయిగా శ్వాస వదిలింది

వేయి గులాబీలు ఎదనిండా ఒక్కసారి పూవుగా అవన్నీ తన స్వామికి క్షణంలో అర్పించుకొని కవరు చించింది

కాగితాలు చాల ఉన్నాయి పెద్ద ఉత్తరం రాశాడే పాపం వాళ్ళ అమ్మకు ఎలా ఉందో! కాగితాల్ని విప్పి చదివింది

"సువర్ణంతా దేవికి!"

సంబోధనా వాక్యం చూసి క్షణం ఆశ్చర్యపోయింది తన పూర్తి పేరు రాశాడేమిటి? "డియర్ సువర్ణా అనో," ప్రియంతా అనో, "డార్లింగ్ వర్ణ" అనో చిలిపిగా, కొంటెగా ప్రేమ ఉత్తరాల్లో రాసేవాడు అనుకొని అంతలో నవ్వుకుంది వేళాకోళానికి రాసి ఉంటాడు వేణూ ఎప్పుడూ అంతే ఎదుట వాళ్ళను ఏడిపించటం అంటే. మహా సరదా! నవ్వుకుని కుర్చీలో కూర్చుని టేబిల్ పై ఉత్తరాన్ని పెట్టి చదవసాగింది

ఈ ఉత్తరాన్ని సాంతం చదివి నన్ను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించి నన్ను

క్షమించు పరిస్థితుల ప్రాబల్యానికి లొంగిపోయిన మానవుణ్ని నేను

చదవటం ఆపింది ఎందుకనో మనసు కంఠం వొణుకుతుంది కుడి కన్ను ఒక్కసారి అదిరింది ఏమిటీ విధంగా రాస్తున్నాడు. ఒక్కసారిగా మొహం అంతా చెమట పట్టింది వణికే చేతులతో ఉత్తరాన్ని తిరిగి చదవటం మొదలు పెట్టింది

"ఆ రోజు అమ్మకు సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వస్తే నేను ఎంత హడావుడిగా బయల్దేరింది నీకు తెల్సు. ట్రైన్‌లో కూర్చున్నానన్న మాటేగాని అమ్మకి ఎలా ఉందో! ఏమిటో! అనే ఆలోచనలు నన్ను పిచ్చివాణ్ని చేశాయి. నేను అమ్మ కడుపులో ఉండగనే మా నాన్న చనిపోయారట. తొమ్మిది నెలలు మోసి, కని, పెంచి పెద్ద చేసిన మాతృమూర్తి ఋణం ఏ తనయుడూ ఎన్ని జన్మలకీ తీర్చుకోలేడు. అటువంటి అమ్మకు ఆపదగా ఉందంటే ఏ కొడుకు గుండెలు పగిలిపోవు?

నేను యింటికి వెళ్ళే సరికి యింటి చుట్టూ జనం ఉన్నారు.

"అమ్మకెలా ఉంది? అసలేం జరిగింది" అక్కడున్నవాళ్ళను ఆతృతతో ప్రశ్నించాను

"మేడ మెట్లు దిగుతుంటె కాలు జారి పడింది బాబూ తలకి బలమైన దెబ్బ తగిలింది చాలరక్తం పోయింది. అసలే షుగర్ కంప్లైంట్ దానికితోడు బ్లడ్ ప్రెషర్ ఉందట డాక్టర్లు పెదవి విరిచారు. కొన ఊపిరితో "బాబూ" అంటూ నీ కోసమే పలవరిస్తుంది లోనికి పోయి చూడు బాబు" అన్నారు

"అమ్మా" అంటూ లోనికి పరుగెత్తాను. మంచానికి అతుక్కుని ఉంది అమ్మ ఒళ్ళంతా తెల్లగా పాలిపోయింది. కళ్ళు మూసుకునే ఉన్నాయి పెదాలు మాత్రం బాబూ బాబూ అంటూ అస్పష్టంగా కదులుతున్నాయి అమ్మ చుట్టూ చాలా మంది కూర్చున్నారు. అందరి కళ్ళవెంట కన్నీరు ఏకధారగా కారుతుంది. ఆ స్థితిలో అమ్మను చూస్తుంటే నా గుండె తరుక్కుపోతుంది

"అమ్మా" అని బావురుమన్నాను

"అమ్మా!... అమ్మా!.... యిటు చూడమ్మా! ... కళ్ళు విప్పి ఒక్కసారి చూడమ్మా! నీ వేణు వచ్చానమ్మా!.. అమ్మా." పిలిచాను.

నెమ్మదిగా, కళ్ళు విప్పింది కను రెప్పలు భారంగా లేస్తున్నాయి.

కన్నకొడుకుని చూసుకోవాలనే కడపటి తీవ్రతన శక్తి నుపయోగించి రెప్పల్ని

---

## 150 సంవత్సరాల శిక్ష

అనేక చిల్లర నేరాలు చేసినందుకుగాను రాల్ఫ్ ఆమ్‌స్ట్రాంగ్ మెక్సికో జైలో 150 సంవత్సరాల శిక్ష అనుభవిస్తున్నాట్ట జైల్లో వుంటూ కరెస్పాండెన్సు కోర్సు చదివి డిప్లొమా పొందాడట. స్నాతకోత్సవానికి పిలుపు వచ్చింది జైలు కావలాదార్లు ఇతన్ని జాగ్రత్తగా స్నాతకోత్సవానికి తీసుకువెళ్లారు ఆయన పేరు ప్రకటించగానే వేదికమీదకి వెళ్లి డిప్లొమా తీసుకొని, అంతే మటుమాయం అయిపోయాట్ట ఇంకా అతనికోసం పోలీసులు గాలిస్తున్నారట ముందుగా ఏమైనా ఏర్పాట్లు చేసుకున్నాడో ఏమో!

— వసంత

పైకి లేపుతుంది.

"బా . బూ ..' అంది అమ్మ.

నన్ను చూడగానే అమ్మ కళ్ళు ఆనందంగా మెరిసాయి వెయ్యి దీపాలు ఒక్కసారి వెలిగాయి.

అమ్మా ' అంటూ రెండు చేతులు పట్టుకొని "ఎందుకమ్మా యిప్పుడు నన్ను వదిలి వెళ్తావా' నన్ను ఏకాకిని చేస్తావా వెళ్ళకమ్మా నన్ను వదలి వెళ్ళకమ్మా !" అమ్మ చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాను

రెండు అక్షరాలలో సర్వజగత్తును పరవశింపచేసే పిలుపు 'అమ్మ' ఈ చరాచర ప్రపంచంలో ప్రతి జీవికి అమ్మ ఒడిలోని తీయదనం కావాలి సాటిలేని దేవత అమ్మ. 'అమ్మా'! అనే పిలుపులోని మాధుర్యానందం నాకింక లభించదా ? అమ్మ నన్నొదిలి శాశ్వతంగా ..

ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తూనే వున్నాను.

"బాబూ ! ఇటు ఏడవకు బాబూ నేనెక్కడికి వెళ్తాను ? ఎక్కడికీ వెళ్ళను మీ అందరి హృదయాల్లో ఎప్పుడూ వుంటాను కన్నీళ్ళు తుడుచుకో బాబూ ! ఇలా నా కళ్ళల్లోకి చూడు"

అమ్మ మాటలు అస్పష్టంగా ఎక్కడున్నించో వినబడుతున్నట్టున్నాయి. తల పైకెత్తి అమ్మ కళ్ళలోకి చూసాను నా రెండు బుగ్గలు అరచేతుల్తో పట్టుకొని దగ్గరకు తీసుకొని నా నుదుటిమీద ముద్దుపెట్టుకుంది

"బాబూ !"

"అమ్మా ."

"నా చివరి కోరిక తీరుస్తావా బాబూ " అంది.

"అలా అనకమ్మా . ... ఆజ్ఞాపించు" అన్నాను

"ఆ ఫొటో యిలా తీసుకురా బాబూ !" అంది ఎదురుగా గోడకు వ్రేలాడుతున్న మా అక్కయ్య ఫొటో చూపిస్తూ.

సువర్ణా ! నీకీ విషయం ఎప్పుడూ చెప్పలేదుకదూ. మా పెద్ద అక్కయ్య చనిపోయి పదెనిమిదేళ్ళు అవుతుంది మొదటి కాన్పులోనే చనిపోయింది అక్కయ్యను అతిగా ప్రేమించిన బావ మతిస్థిమితం లేక ఎవ్వరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు ఆ పిల్లని మా యింట్లోనే పెరిగించి. విధాత ఆమెను మూగదానిగా సృష్టించాడు.

ఫొటో తెచ్చి అమ్మకిచ్చాను అమ్మ ఫొటోవంక చూస్తూ నిట్టూర్చి "బాబూ .. నువ్వు అప్పటికి దాగా చిన్నవాడివి ... మీ అక్కయ్య చనిపోయేటప్పుడు ఏమందో తెల్సా బాబూ ... "అమ్మా . .. దీన్ని భూమ్మీద పడేసి వెళ్ళిపోతున్నాను తల్లి గండాన పుట్టిందని లోకు లనుకోవడం సహజం. అటువంటి నింద రానివ్వకుండా పెంచి పెద్దదాన్ని చేసి నీ కోడలుగ చేసుకుంటానని మాట యివ్వమ్మా !" అంది నా పిచ్చితల్లి. నేను దానికి మాట యిచ్చాను. అది సంతోషంగా కళ్ళు మూసింది. "వాణి" అని పేరు పెట్టినందుకు ఫలితం లేకుండా మూగదాన్ని చేసాడు భగవంతుడు . ఆ మూగదంటె నీకు సానుభూతేగాని ... వివాహం చేసుకుందామనే ఉద్దేశ్యం నీలో లేదని నాకుతెల్సు ... బాబూ ! ... నువ్వుగాని దాన్ని చేరదీయక పోతే . దాని భవిష్యత్ బండలై పోతుంది మీ అక్క ఆత్మ రోదిస్తుంది .. బాబూ ! ... వేణూ ! . అది మూగదేగాని గాని దాని అందం ఎవ్వరికుందిరా !... పచ్చనిరంగుతో మెరిసిపోయే పసికిబొమ్మ . బాబూ .. వాణి మనయింటి మహాలక్ష్మిరా. . దాన్ని వివాహం చేసుకుంటానని మాట యివ్వు . హాయిగా కన్నుమూస్తాను. యిదే బాబూ ! నా తుది కోరిక ... చేతిలో చెయ్యివేసి చెప్పుబాబూ ... చెప్పు ... చెయ్యిచాపుతూ అడిగింది. "అలాగేనమ్మా!

వాడిని తప్పకుండా పెళ్ళి చేసుకుంటాను అన్నయ్య కోరిక తప్పక నెరవేరుస్తాను" మాట యిచ్చాను అమ్మచేతిలో చెయ్యివేసి

ఆ సమయంలో అమ్మ నయనాల్లో అనంత కోటిదీపాల వెలుగు కనిపించింది

"పావని ' పిల్చింది అమ్మ

ప్రక్కనే వెక్కి వెక్కి ఏడుస్తున్నదాని సంపాదించి దగ్గరగా వచ్చింది.

"పిచ్చి పిల్లా ఏడుస్తావెందుకే ... మావయ్య నిన్ను పెళ్ళి చేసుకుంటాడే పెళ్ళికొడుకు పై నుండి మీకు అక్షింతలు వేసి ఆశీర్వదిస్తాను ఏదీ యిద్దరూ .. చేతులిలా యివ్వండి ' మా యిద్దరి చేతుల్ని కలిపింది అన్నయ్య ఫొటోకి నమస్కారం చెయ్యమంది.

మా యిద్దర్ని కలిపి తనివితీరా చూసు కుంది

చేతులు జోడించి భగవంతుడ్ని ప్రార్థిస్తూ గాఢంగా నిట్టూర్చింది ఆ నిట్టూర్పులో అమ్మ ప్రాణాలు అనంత వాయువుల్లో ఐక్యమై పోయాయి.

సువర్ణా, చెప్పు .. ఇప్పుడు చెప్పు .. నేను పరిస్థితుల ఖైదీలో బందీని. విధి ఆడిస్తున్న నాటకంలో ఒక పాత్రను. పరి స్థితులకు లొంగి పోయిన వ్యక్తిని.

నన్ను క్షమించు సువర్ణా నిన్ను మోసం చెయ్యాలని గాని, వంచించాలనిగాని నాలో ఏకోశాన లేదు నన్ను పూర్తిగా అర్థం చేసుకొనమని వేడు కుంటున్నాను పోనీ సానుభూతైనా చూపించుతావని ఆశిస్తాను

వేణుగోపాల్.

రెండు కన్నీటిబొట్లు "వేణుగోపాల్" సంతకంమీద పడి అక్షరాలు అలుముకు పోయాయి కిటికీలో నుండి వచ్చే గాలికి కాగితాలు రెపరెప లాడుతున్నాయి నెమ్మ దిగా లేచి, మంచం వద్దకు నడిచింది.

## ప్రకాశిస్తుంది

-చిత్రాల నరసింహమూర్తి

స్వాతంత్ర్యం వచ్చింది
స్వలాభం పెరిగింది
మచ్చుకైన కానరాదు [illegible]
మానవ హృదయాల్లో
అనాథుల ఆక్రందనం
కుబేరుల సందనం
తరతరాలనుండి భారతీయుల
నరనరాలలోన ప్రాకిపోయింది
రక్తం చిందించారు మహాత్ములు
ఐక్యత బోధించారు నాయకులు
త్రెంచారు భరతమాత శృంఖలాలు
ఆ పవిత్ర ఫలరసాన్ని
మనమిలా పాడుచేస్తున్నాం
మూఢదురాచారాలను విసర్జించి
సమానత్వ సంఘనిర్మాణానికై
పరితపించి
అలముకొన్న చీకటిలో ఆదర్శజ్యోతిని
వెలిగిస్తే
ప్రకాశిస్తుంది మనదేశం
అణిముత్యంలా !

మంచంమీద వెల్లకిలా పడుకుంది కళ్ళు పదే పదే చెమ్మగిల్లుతున్నాయి ప్రక్కనున్న తెరచిన కిటికీలో నుండి శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నది సువర్ణ. అలా ఎంత సేపో

తలుపు త్రోసిన చప్పుడికి అటువైపు తిరిగింది. గుమ్మంవద్ద ఈశ్వరరావు నిలబడి "ఏమ్మా! ఇంకా భోంచెయ్యాలా? అమ్మ

ఎన్నిసార్లు పిల్చినా రాలేదంట. దానికసలే మోకాళ్ళ నెప్పులు పైకి రాలేదమ్మా. రా తల్లి పన్నెండు దాటింది" అన్నాడు.

సువర్ణ మౌనంగా లేచి నిలబడింది.

"ఏమ్మా! అలా దిగాలుగా ఉన్నావు? అమ్మ ఏమైనా అందా? చెప్పమ్మా! పాయింటుమీద పాయింటు నిలదీసి అడిగేస్తాను"

"అబ్బె అమ్మ ఏమీ అనలేదు నాన్నా"

"మరేమిటమ్మా! అలా ఉన్నావు?"

"నాన్నా! నన్ను క్షమించరూ" అంది గద్గదకంఠంతో.

"క్షమించానా! క్షమించటానికి ఏంతప్పు చేశావని తల్లీ? అసలు పాయింటు చెప్పు" అడిగాడు కళ్ళజోడు సర్దుకుంటూ

"ఉదయం.. పెళ్ళివిషయం మీరు నాతో చెప్పినప్పుడు మిమ్మల్ని ప్రతిఘటించాను"

"అదా పాయింటు అది తప్పుకాదే వివాహ విషయంలో ప్రతి వ్యక్తికీ స్వాతంత్ర్యం వుండాలి"

"నేను ఈ పెళ్ళికి అంగీకరిస్తున్నాను నాన్నా!"

ఒక్కసారిగ ఈశ్వరరావు హృదయం ఆనందంతో గంతేసింది

"నిజమా తల్లీ నీమనస్ఫూర్తిగా అంటున్నావా?"

"అవును నాన్నా హృదయపూర్వకంగానే అంటున్నాను"

"నాకు తెల్సమ్మా. ఏ విషయం అయినా నువ్వు ఆలోచించి నిర్ణయిస్తావని! చాల సంతోషం" అని మేడ మెట్లు గబగబా దిగుతూ, "ఏమేవ్. ఎక్కడే?" అరిచాడు.

"అబ్బబ . ఏమిటా హడావుడి పడతారు. నెమ్మది" హడావుడిగా వస్తున్న భర్తను చూస్తూ అంది అన్నపూర్ణ.

"పాయింటు విను మనమ్మాయి పెళ్ళికి ఒప్పుకుందేవ్' అన్నాడు భార్య ప్రశ్నకు వచ్చి ఆయాసం తీర్చుకుంటూ

"నే చెప్పలేదటండీ ఎంతైనా అది నా కూతురు" అంది ప్రేమకి కారణమైన సువర్ణను చూస్తూ

"ఓహో! అక్కడికి నాకేమీ పట్టనట్టు . నీకేనా ముందు అమ్మాయి సంగతి తోచింది చూడు. నేనిలా వియ్యాలవారింటికి వెళ్తాను ఏమే? నా పాయింటు ఏదీ?" అన్నాడు చుట్టూ చూస్తూ హడావుడిగా

"ఇదిగోనండి యిచ్చింది అన్నపూర్ణ. కండువా భుజంమీద వేసుకొని వెళ్ళబోయి ఆగి

"నా చెప్పులు ఎక్కడ తగలడ్డాయో" అన్నాడు విసుక్కుంటూ.

"అవిగోనండి. ఆ మూల" అంది భర్త హడావుడికి నవ్వుకుంటూ. చెప్పులు తొడుక్కుని "అవునుగాని యింతకీ నా కళ్ళజోడేది?" జేబులు తడుముకుంటూ అడిగాడు భార్య వంక కోపంగా చూస్తూ. అన్నపూర్ణ పకపకా నవ్వింది.

"నీ దుంపతెగ నవ్వుతావెందుకే కళ్ళజోడు దాస్తే యిచ్చెయ్యి" గదమాయించాడు.

"అయ్యో ఖర్మ మీకళ్ళకే ఉంచిగదండీ" అంది నవ్వు ఆపుకుంటూ.

కళ్ళజోడు తడిమి చూసుకొని —

"సర్లేవోయి ... ముందు అమ్మాయికి భోజనం చూడు" అని జోడు సర్దుకుంటూ వెళ్ళిపోయాడు.

"మనిషి దగ్గర ఒకటే తొందర. ఏం మనిషో... నువ్వు రామ్మా" అంటూ

(మిగతా 60 వ పేజీలో)

# ప్రేమ హృదయాలు

(48 వ పేజీ తరువాయి)

వంటింట్లోకి దారి తీసింది అన్నపూర్ణ.

* * *

"పోస్ట్"

ఉత్తరం అందుకుని కవరు చించి చదివాడు వేణు

"వేణుగోపాల్ గారికి,

మీ తల్లిగారి మరణానికి నేను చాల విచారపడుతున్నాను ఆ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను

తల్లి మాటను జవదాటలేము పురాణ పురుషుడు శ్రీరాముడు తల్లి ఆశీస్సులతో, సవతి మాతతోడుతో విజయం పొందాడు ఛత్రపతి శివాజీ తల్లి మాటను పాటించి, ఆమె దీవెనలతో మహాత్ముడనిపించుకున్నాడు బాపూజీ మన దేశంలో మాతృదేవతకు పవిత్రమైన స్థానం ఉంది మానవ జీవితంలో పురుషులకు తల్లి స్త్రీలకు భర్త సాటిలేని దైవాలు అంటారు.

మీరు కూడా మీ తల్లిగారి మాటను పాటించి ఆమె ఆత్మకు తద్వారా మీ అక్కగారి ఆత్మకు శాంతిని చేకూర్చిన మీరు ధన్యులు

ఇక నా విషయం. నా గురించి మీరు బాధ పడవద్దు. త్వరలోనే నా పెళ్ళి శుభలేఖ మీరు చూడబోతారు

వేణూ! మనం ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకున్నాం భవిష్యత్ గురించి తియ్యని కలలు కన్నాం బంగరు బాటలు నిర్మించుకున్నాం కాని బలీయమైన పరిస్థితులు మనల్ని వేరు చేశాయి అంత మాత్రం చేత తియ్యని కలలను సమాధి కట్ట కూడదు. బంగారు బాటలను కూలద్రోయ్య కూడదు తమ పవిత్రమైన ప్రేమకు విధి అడ్డుగా నిల్చినపుడు తమ జీవితాల్ని నాశనం చేసుకునే పిచ్చివాళ్లున్నారు త్రాగుడికి దాసులై, సర్వ వ్యసనాలకు బానిసలై నిండు జీవితాల్ని బలి చేసుకునే పిరికివాళ్ళున్నారు భగవంతుడు ప్రసాదించిన బ్రతుకును బ్రహ్మచర్యంతో ఎండిన మోడులా చేసుకునే అభాగినులున్నారు అది కూడదు తమ ప్రేమ విఫలమైనంత మాత్రాన విలువైన జీవితానికి వ్యసనాల వలువలు కప్పకూడదు నిండు నూరేళ్ళని ఎండుటాకులా చేసుకో కూడదు.

మానవునికి భగవంతుడు ప్రసాదించిన గొప్ప వరం "జీవితం' దానికి విలువేర్పర్చుకుని ఒడుదుడుకులకు లొంగకుని సార్థకం చేసుకున్న మనిషే మనిషి.

వేణూ. మనవి ప్రేమ హృదయాలు. ఇప్పుడు కూడా ప్రేమ హృదయాలే కాని ప్రేమించే మూర్తులు వేరు

నా పెళ్లికి మీ ముద్దు బంతి వాణితో తప్పక వస్తారని ఆశిస్తాను.

సువర్ణలత'

ఉత్తరం చదవటం పూర్తిచేసి ఆనందంగా శ్వాసవదిలాడు ఆ శ్వాసలో నుండి వేణు హృదయంలో వ్యాపించిన కొద్దిపాటి అంధకారం తొలగిపోయింది

"సువర్ణా! చీకటిలో పయనిస్తున్న వాళ్ళకు వెలుగు రేఖవు నీవు నిజంగా నీవు గొప్పదానవు సువర్ణా నీ మాటను తప్పక గౌరవిస్తాను తప్పక గౌరవిస్తాను' ఆనందంతో చెమర్చిన కళ్ళను తుడుచుకున్నాడు వేణు